సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4 శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# సమాజానికి మార్గదర్శకులు జర్నలిస్టులు

....కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్

.....కలెక్టరేట్ లో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్..

..... అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తాం.

అనంతపురం, ఫిబ్రవరి 26 :సీమ వార్త





జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు అని కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో 2026 - 27వ సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం మేరకు అనంతపురం జిల్లాలో తొలి విడతగా 607 అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేయనున్నామని ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్య తెలిపారు. ఈరోజు నుంచి అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పని దినాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.షఫీఉల్లా, ఆర్.రామంజినేయులు, ప్రసాద్, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, ఫోటోగ్రాఫర్ కోటప్ప, తదితరులు పాల్గొన్నారు.



# "ఉద్యమి" కి న్యాయం... "చిలకం" ధ్యేయం..!!

....ధర్మవరం లో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు జోరు .

పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ జనసేన ఇన్చార్జి,షేక్ రియాజ్.

.జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చిలకం మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్.

ధర్మవరం ఫిబ్రవరి 26, సీమ వార్త :

అధ్యక్షుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు హిందూపురం పార్లమెంట్ వ్యాప్తంగా ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని ప్రారంభించినట్లు పార్లమెంట్ ఇన్చార్జి షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ షేక్ రియాజ్, మరియు రాష్ట్ర కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో జనసేన పార్టీ ని అభివృద్ధి పథంలో నడిపించాలనే ధ్యేయంతో జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు కూడా నమోదు చేయడానికి ఉద్యమి అనే నామకరణంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల పట్ల, రాష్ట్ర అభివృద్ధి పట్ల, ఎంతో కృషి పట్టుదలతో పనిచేస్తున్నటువంటి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపుమేరకు రాష్ట్రంలో దాదాపు 50 లక్షల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయాలని ప్రతి ఒక్కరూ ఉద్యమి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జనసేన పార్టీని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పటిష్టంగా తయారు చేసుకోవాలని సంకల్పంతో పని చేయాలని కోరారు.







# హ్యాండ్లూమ్ క్లస్టర్... ధర్మవరానికి వరం..!!

....చేనేత కార్మికుల ఉపాధి,సంక్షేమమే లక్ష్యంగా

.....ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు వేగవంతం.

-......భూమి హ్యాండోవర్‌పై తక్షణ చర్యలు కోరిన హ్యాండ్లూమ్స్ శాఖ.

-...... భూమి లీజ్, కేంద్ర నిధులు, పరిపాలనా చర్యలు పూర్తి -- మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అమలుకు మార్గం సుగమం



ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 26 (సీమవార్త):--

హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం అవుతున్నట్లు మంత్రి కార్యాలయం వారు వెల్లడించారు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ మరియు హ్యాండ్లూమ్ కార్మికుల సంక్షేమంపై ఉన్న కట్టుబాటు ఫలితంగానే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చుతోందని మంత్రి కార్యాలయం వారు పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం పట్టణంలో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖకు - మిగతా3లో

# దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

...దేవాదాయశాఖ మంత్రి ఆనంకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

...సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం

....మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత



పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 26 సిమ వార్త.

రాప్తాడు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని.. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ప్రత్యేకంగా కలసి ఆలయాల పరిస్థితి గురించి చర్చించి.. నిధుల మంజూరు కోసం వినతి పత్రం - మిగతా3లో



# ధర్మవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బీఎస్పీ నేతలు ఆందోళన

- ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ సంచలన ఆరోపణలు
- ఐసీడీఎస్ పీడీ ప్రమీలపై అవినీతి ఆరోపణలు నెల రోజులుగా పోరాటం



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 26 (సీమవార్త):** శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం పట్టణంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బీఎస్పీ పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఐసీడీఎస్ పీడీ ప్రమీలపై గత నెల రోజులుగా అవినీతి ఆరోపణలపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ వ్యవహారంపై గుంటూరులో ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి, అలాగే జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 13న ఆర్జేడీ రోహిణి జిల్లా విచారణకు వచ్చినప్పటికీ, విచారణలో ఏమి జరిగిందో స్పష్టత ఇవ్వలేదని ఆరోపించారు. తాము సమర్పించిన ఆధారాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కూడా పంపినట్లు తెలిపారు. అయితే ఫిబ్రవరి 17న పుట్టపర్తి సీడీపీఓ కార్యాలయానికి పిలిపించి రికార్డులు మాత్రమే పరిశీలించారని, తాము ఇతర ప్రాంతాలను సందర్శించినట్లు తప్పుడు నమోదు చేసి గ్రీవెన్స్‌ను మూసివేశారని ఆరోపించారు.

24వ తేదీన వాట్సాప్ ద్వారా గ్రీవెన్స్ క్లోజ్ చేసినట్లు సమాచారం వచ్చిందని, 1100కు కాల్ చేయగా ఫోటోలు కూడా అప్లోడ్ చేయలేదని తెలిసిందన్నారు. తమ అప్లికేషన్‌ను తాము ఉపసంహరించుకున్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చారని తీవ్రంగా ఖండించారు.

"మా సంతకాలు, మా ఫోటోలు లేకుండానే రికార్డులు సృష్టించి గ్రీవెన్స్‌ను మూసివేయడం దుర్మార్గం" అంటూ కలెక్టర్‌ను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పీడీ ప్రమీలపై అవినీతి ఆరోపణల విషయంలో పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపించాలని బీఎస్పీ నాయకులు కోరుతున్నారు.

# ధర్మవరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బీఎస్పీ నేతలు ఆందోళన

- ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ సంచలన ఆరోపణలు
- ఐసీడీఎస్ పీడీ ప్రమీలపై అవినీతి ఆరోపణలు నెల రోజులుగా పోరాటం



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 26 (సీమవార్త):** శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం పట్టణంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బీఎస్పీ పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఐసీడీఎస్ పీడీ ప్రమీలపై గత నెల రోజులుగా అవినీతి ఆరోపణలపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ వ్యవహారంపై గుంటూరులో ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి, అలాగే జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 13న ఆర్జేడీ రోహిణి జిల్లా విచారణకు వచ్చినప్పటికీ, విచారణలో ఏమి జరిగిందో స్పష్టత ఇవ్వలేదని ఆరోపించారు. తాము సమర్పించిన ఆధారాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కూడా పంపినట్లు తెలిపారు. అయితే ఫిబ్రవరి 17న పుట్టపర్తి సీడీపీఓ కార్యాలయానికి పిలిపించి రికార్డులు మాత్రమే పరిశీలించారని, తాము ఇతర ప్రాంతాలను సందర్శించినట్లు తప్పుడు నమోదు చేసి గ్రీవెన్స్‌ను మూసివేశారని ఆరోపించారు.

24వ తేదీన వాట్సాప్ ద్వారా గ్రీవెన్స్ క్లోజ్ చేసినట్లు సమాచారం వచ్చిందని, 1100కు కాల్ చేయగా ఫోటోలు కూడా అప్లోడ్ చేయలేదని తెలిసిందన్నారు. తమ అప్లికేషన్‌ను తాము ఉపసంహరించుకున్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చారని తీవ్రంగా ఖండించారు.

"మా సంతకాలు, మా ఫోటోలు లేకుండానే రికార్డులు సృష్టించి గ్రీవెన్స్‌ను మూసివేయడం దుర్మార్గం" అంటూ కలెక్టర్‌ను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పీడీ ప్రమీలపై అవినీతి ఆరోపణల విషయంలో పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపించాలని బీఎస్పీ నాయకులు కోరుతున్నారు.

# హిందూపురంలో చెప్పుల షాపుల యజమానులఘరానా మోసం







**హిందూపురం (సీమ వార్త) ఫిబ్రవరి 26:** హిందూపురం పట్టణంలో చెప్పుల షాపుల యజమానులు ఘరానా మోసం చేస్తూ వినియోగదారులకు బ్రాండెడ్ చెప్పుల పేరుతో ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకొని యజమానులు అమాయక ప్రజల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాసిరకం చెప్పులకు ఎక్కువ ఖరీదు లేబుళు వేసి అమ్ముతున్నారని వాటిని ఇంటికి తీసుకెళ్ళి రెండు రోజులు వాడేసరికి అవి ఏమీ పనికి రానివ్వ తయారవుతున్నాయని తెలియజేశారు వచ్చిన వారంలో ఒక వ్యక్తి మెట్రో చెప్పుల షాపు షాపులో 999 రూపాయలు ఇచ్చి స్పార్క్ బ్రాండెడ్ చెప్పలని కొన్నాడు వాటి ఇంటికి తీసుకెళ్లిన రెండవ రోజే చెప్పులు నాసిరకమైన తినడంతో తిరిగి చెప్పుల షాపులో యజమాని దగ్గరికి వచ్చి అతనితో విచారించగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నన్ను ఎవరు ఏమి చేయలేదని బెదిరించడమే కాకుండా ఎంతో మంది అమాయక ప్రజల పట్ల నిర్మానుష్యంగా వ్యవహరిస్తూ అమాయకులైన వారికే నాసిరకం చెప్పులు అమ్ముతూ వారు సొమ్ము చేసుకుంటున్నారు దయచేసి ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టణములోన చెప్పుల షాపుల పైన తనిఖీ చేసి వినియోగదారులకు తగిన రీతిలో ఉండే విధంగా అమ్మేటట్లు కఠిన చర్యలు తీసుకోవాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలు తెలుపుతున్నారు. లిమెట్రో గా మార్క్ అంటారు రోడ్ల పైన అమ్ముతున్న చెప్పులు కంటే ప్రజలకు మోసం చేస్తున్నారు దీనిపైన ప్రశ్నించే అధికారులు లేరు వేలకు వేలు డబ్బులు పెట్టి మోసపోతున్న ప్రజలు ఇలాగే వీరి అరాచకాలు జరుగుతుంటే ఎలా? అంబేద్కర్ సర్కిల్ ముందరనే ఉన్న మెట్రో చెప్పుల షాపులు ఎంతోమంది ప్రజలకు మోసం చేసి నాణ్యతలేని వంద రూపాయలు లో చెప్పులు వేళల్లో అమ్మి రెండు రోజులకే ప్రాబ్లం తెగిపోయి కింద చెప్పులు కు ఏదైనా ప్రాబ్లం వచ్చిన వచ్చి షాపు దగ్గరికి వెళితే ఎవరు చెప్పుకుంటావో చెప్పుకో నన్ను ఎవరు ఏమి చేయలేరని చెప్తున్నారు. బాధితులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపైన చర్యలు తీసుకోవాలని తెలిపారు తెలియని అమాయకుల పైన ఇలాంటి వ్యాపారస్తుల్ని కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాను

# ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం






**మడకశిర ఫిబ్రవరి 26 సీమ వార్త** :అందరిని ఆదరించే ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే ప్రజాఉద్యమం తీవ్రతరం చేస్తామని బిసివి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రం నందు ఎల్లోటి రామాంజనేయులు సహకారంతో వివిధ ప్రజా సంఘాలు ఐక్యవేదిక ఏర్పడి ఆర్ డి టి కి సంబంధించిన ఎఫ్సీఆర్ఏ ను వెంటనే రెన్యువల్ చేయాలని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రీన్యువల్ చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు బహుజన చైతన్య వేదిక ఆర్ డి టి సంస్థ గురించి మాట్లాడుతూ దశాబ్దాలుగా అనంత ఉమ్మడి జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద మధ్యతరగతి వర్గాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యముతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఈ కుటుంబాలను అమ్మ లా ఆదరిస్తూ వారి జీవితంలో వెలుగు నింపుతున్న సంస్థ ఆర్ డి టి సంస్థ అటువంటి సంస్థకు సంబంధించిన ఎఫ్సీఆర్ఏ ను రీన్యువల్ చేసే విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం, ఇప్పటి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఉమ్మడి జిల్లాలో ఆర్డిటి సేవలు ఎంత ముఖ్యమైనవో ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అయితే కూటమి ప్రభుత్వం అధినేత ముఖ్యమంత్రితో మాట్లాడకుండా ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావిస్తే ఇకనైనా ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రంతో మాట్లాడి ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ను రినీవల్ చేయించి ఉమ్మడి జిల్లాలోని పేదలను అనేక రకాలుగా ఆదుఆదుకుంటున్న ఆర్డిటి సంస్థకు సహకరించగలరని లేనిపక్షంలో ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఆఫీసులను, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక. జిల్లా ఉపాధ్యక్షుడు దొడగట్ట గోపాల్, జిల్లా కోఆర్డినేటర్ ఏల్లోటి హనుమంతు, పెనుగొండ మండలం సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజశేఖర్, గోల్డ్ మేకలపల్లి వేణుగోపాల్, నెల్లూరు ఓబ్లేస్ తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్.......



**నంబులపూలకుంట: ఫిబ్రవరి 26 (సీమ వార్త):** నంబుల పూలకుంట మండలం ఎదురుదోన గ్రామం యాదలవాండ్లపల్లి సమీపంలో జూదం ఆడుతున్న 10 మందిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై క్రిష్ణమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తమకు రాబడిన సమాచారం మేరకు యాదలవాండ్లపల్లి గ్రామ శివారు వద్ద కంపచెట్లల్లో జూదం ఆడుతున్న 10 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 6,050 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ చేసిన తప్పులను వైఎస్సార్‌తో ముడిపెట్టడం సరికాదు - కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్



**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 26 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ తిరుమల పవిత్రతపై పాపం వైసీపీ చేస్తే వైఎస్సార్‌కు చుట్టడం చంద్రబాబుకి భావ్యం కాదు అని అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లుంది కూటమి తీరు ఉందన్నారు. చంద్రబాబు ఆరోపణలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలన్నారు. వైఎస్సార్‌కు చంద్రబాబు క్షమాణలు చెప్పాలనీ, వైఎస్సార్ ఏడు కొండలను రెండు కొండలను చేయాలని ఏనాడూ అనుకోలేదనీ, వైఎస్సార్‌ది సంక్షేమ పాలనైతే ,వైసీపీది దోచుకుతిన్న పాలన అని తెలిపారు. వైసీపీ అరాచకాలతో వైఎస్సార్‌కు సంబంధం లేదనీ, వైసీపీ పార్టీలో వైఎస్సార్ లేరనీ రాజశేఖర్ రెడ్డి ముమ్మాటికి కాంగ్రెస్ మనిషి అని తెలియజేశారు.

## రేపు కుంచితి ఒక్కలిగా అత్యవసర సమావేశం



**మడకశిర ఫిబ్రవరి 26 సీమ వార్త** :నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండల కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు కుచ్చిటి వక్కలిగా అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కుంచిటి వక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వియం పాండురంగప్ప తెలిపారు. కుంచితి ఒక్కలిగా డైరెక్టర్ల సమావేశాన్ని నియమించడం జరుగుతుందని మండలంలోని కుంచితి ఒక్కలిగా కుల బాంధవులు అందరూ తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

## రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో అనుమానితులపై తనిఖీలు.

- ధర్మవరం టూటౌన్ సీఐ రెడ్డప్ప.




**ధర్మవరం ఫిబ్రవరి 26,సీమ వార్త;** ధర్మవరం పట్టణములోని రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానితులను మొబైల్ స్కానింగ్ డివైస్ ద్వారా వారి యొక్క వేలిముద్రలతో తనిఖీ చేయడం జరిగిందని వారు తెలిపారు. దీనివలన ఎవరైనా గతంలో నేరాలలో పాల్గొనడం జరిగి ఉంటే వారిని ఈ యొక్క డివైస్ ద్వారా నేరస్థులుగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఇది నిరంతరము మా పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. అనుమానిత వ్యక్తులతో, అదేవిధంగా ముఖ పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

## పొగాకు,పాన్ మసాలా తో క్యాన్సర్ వచ్చే అవకాశం





**టి సుండుపల్లె, పిబ్రవరి 26 సీమ వార్త:** మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోని దిన్నెల గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ శేఖరరెడ్డి తెలియజేసారు. 25 మందికి చికిత్స అందించారు. పొగాకు మరియు పాన్ మసాలా వాడడం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహనా కల్పించాడు కావున మసాలా వాడారదనియు, తద్వారా నోటి కాన్సర్ మరియు గర్భశాయ కాన్సర్ మరియు రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకొని చికిత్స తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల లు శుభ్రం గా ఉంచుకోవాలనియు,ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్ర పరచుకోలనియు, ఆలా చేయడం వలన దోమలు పెరగవని జ్వరాలు రావని చెప్పారు. రెండు వారల దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు దగ్గడం లక్షణాలు ఉంటే గళ్ళ పరీక్షలు చేసుకొంటే ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందనియు,స్పర్శ జ్ఞానం లేని పొడలు ఉంటే లేప్రోజీ కావచ్చు కావున శరీరం పై పొడలు ఉంటే ఉచితంగా 6నెలలు నుండి 12 నెలలు ఉచితంగా మందులు ఇవ్వబడుతాయని తెలియజేసారు. ఈ ప్రోగ్రాం నందు ఏం పి హెచ్ ఇ ఒ వీర నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ ,సి హెచ్ ఒ ప్రేమలత, సాల్మహన్ ఎ ఎన్ ఏం సౌజన్య మరియు ఆశాలు శ్యామల,జమున రాని పాల్గొన్నారు.

## పాఠశాల వాటర్ ప్లాంట్‌కు విరాళం

**టి సుండుపల్లి ఫిబ్రవరి 26 సీమ వార్త:** ఎంపీపీ ఎస్ మోడల్ ప్రైమరీ తెలుగు పాఠశాలలో ఎస్జీటీ టీచర్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయ నంద్యాల వెంకట సిద్దయ్య వారి సతీమణి నాగేశ్వరి జడ్పీహెచ్ఎస్ గుంతరాజుపల్లి పాఠశాలలో 9వ, 10వ తరగతి 25 విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అలాగే విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం రూ.10,000లను నాగేశ్వరి విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జయచంద్ర దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా సేవలందిస్తున్నారని ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తానని వెంకట సిద్దయ్య తెలిపారు.

## ముస్లింల స్మశానవాటిక అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందించిన పాల్యం సుధాకర్

**- రియల్టర్ పాళ్యం సుధాకర్ కి దుస్సాలువతో సన్మానించిన ముస్లిం సోదరులు**



**తనకళ్ళు,ఫ్రిబ్రవరి,26 సీమ వార్త న్యూస్..** తనకల్లు మండల పరిధిలోని ఈతోడు గ్రామంలోని ముస్లింల స్మశానవాటిక గత కొన్ని సంవత్సరాల నుండి ముల్ల చెట్లతో నిండి ఇబ్బందికరంగా మారిన విషయాన్ని ప్రముఖ సామాజికవేత్త రియల్ ఎస్టేట్ వ్యాపారి పాల్యం సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన గురువారం తనకల్లు మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా తన వంతు సహాయంగా 25 వేల రూపాయలను ప్రకటించినందుకు ఆయనకు ఈతోడు గ్రామం ముస్లింల తరఫున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలకు ముందుండి తన వంతు సహాయ సహకారాలు అందించిన పాలెం సుధాకర్ కు ఈ సందర్భంగా తమ గ్రామ స్మశాన వాటిక విషయాన్ని తీసుకెళ్లగా స్పందించి ఆర్థిక సాయం ప్రకటించినందుకు ఆయనకు ఎల్లవేళలా తాము మర్చిపోలేమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ తోడు గ్రామానికి చెందిన కొండకమర్ల రెడ్డిభాష,బాబా పకృద్ధిన్, సిరివెళ్ల నబిసాబ్,షబ్బీర్, ఇమ్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు,పాన్ మసాలా తో క్యాన్సర్ వచ్చే అవకాశం





**టి సుండుపల్లె, ఫిబ్రవరి 26 సీమ వార్త:** మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోని దిన్నెల గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ శేఖరరెడ్డి తెలియజేసారు. 25 మందికి చికిత్స అందించారు. పొగాకు మరియు పాన్ మసాలా వాడడం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహనా కల్పించాడు కావున మసాలా వాడారదనియు, తద్వారా నోటి కాన్సర్ మరియు గర్భశాయ కాన్సర్ మరియు రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకొని చికిత్స తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల లు శుభ్రం గా ఉంచుకోవాలనియు,ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్ర పరచుకోలనియు, ఆలా చేయడం వలన దోమలు పెరగవని జ్వరాలు రావని చెప్పారు. రెండు వారల దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు దగ్గడం లక్షణాలు ఉంటే గళ్ళ పరీక్షలు చేసుకొంటే ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందనియు,స్పర్శ జ్ఞానం లేని పొడలు ఉంటే లేప్రోజీ కావచ్చు కావున శరీరం పై పొడలు ఉంటే ఉచితంగా 6నెలలు నుండి 12 నెలలు ఉచితంగా మందులు ఇవ్వబడుతాయని తెలియజేసారు. ఈ ప్రోగ్రాం నందు ఏం పి హెచ్ ఇ ఒ వీర నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ ,సి హెచ్ ఒ ప్రేమలత, సాల్మహాన్ ఎ ఎన్ ఏం సౌజన్య మరియు ఆశాలు శ్యామల,జమున రాని పాల్గొన్నారు.

## సబ్సిడీతో మామిడి కాయల కవర్లు పంపిణి



**టి సుండుపల్లె, ఫిబ్రవరి 26 సీమ వార్త :** మండలంలో సాగు చేసిన మామిడి తోటలకు ఇప్పుడు ఉద్యాన శాఖ తరపున 50 శాతం సబ్సిడీతో మామిడికాయల కు కవర్లు సబ్సిడీ రూపంలో ఇస్తున్నామని ఉద్యానవన అధికారి వనిత తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కవర్లు కట్టడం వలన మామిడి కాయను తేనెమంచు పురుగు, తామర పురుగులు, మచ్చ తెగులు వీటి నుంచి రక్షించుకోవచ్చు .అదేవిధంగా నాణ్యమైన పండ్లను మనము తీసుకొని మార్కెటింగ్ చేసుకోవచ్చు,సుదూర ప్రాంతాలకు కూడా ఎక్స్పోర్ట్ చేసుకోవచ్చు. కాబట్టి మామిడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. సుండుపల్లి ఈడిగపల్లి నందు ఉన్న రైతు సేవా కేంద్రం లో ఈ.మామిడి కాయల కవర్లు అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె తెలియజేసారు.

## యల్లమ్మ తల్లి కి పూజలు నిర్వహించిన మండల అధ్యక్షులు



**టి సుండుపల్లి ఫిబ్రవరి 26 సీమ వార్త:** చెన్నంశెట్టిపల్లి లో వెలసిన యల్లమ్మ తల్లి తిరుణాల సందర్భంగా తెదేపా సుండుపల్లె మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆలయానికి విచ్చేసి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ నాయుడు గ్రామ ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు. తిరుణాల సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కంది పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమం...

**----28వ తారీకు లోపు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోండి......**





**నంబులపూలకుంట: ఫిబ్రవరి 26 (సీమవార్త):**మండల కేంద్రంలోని ఎన్.పి. కుంట రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి కంది పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంట సాగులో నేలకు అనుకూలంగా ఉండే విత్తన రకాల ఎంచుకోవాలని విత్తన శుద్ధిని పాటించాలని అలాగే కంది పంటలో అంతర పంటలుగా తక్కువ కాలపరిమితి గల మినుము పెసర తృణధాన్యాలు వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు., సస్యరక్షణ విషయానికి వస్తే కంది పంటలో ముఖ్యంగా ఆకు చుట్టు పురుగు, కాయ తొలుచు పురుగు మరియు మారుకా మచ్చల పురుగు నివారణ చర్యలపై వివరించారు.ఇక రైతు విశిష్టత సంఖ్య నమోదు గురించి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 840 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోలేదు. ఈ యొక్క 11 అంకెల ఫార్మర్ యూనిక్ ఐడి నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 28 వరకు మాత్రమే గడువు ఉంది.కనుక మిగిలి ఉన్న రైతులందరూ మీ సమీప రైతు సేవా కేంద్రంలో ఆధార్ మరియు భూమి పాస్ పుస్తకం వివరాలతో వెళ్లి త్వరగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే పీఎం కిసాన్ యొక్క తదుపరి విడతల సాయం నిలిచిపోతుందని వారు తెలియజేశారు.రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని రైతులు ముందు మీ భూమి రికార్డులు సక్రమంగా అప్డేట్ చేయబడ్డాయా లేదా అని నిర్ధారించుకోవాలి, మీ సేవలో మొబైల్ నెంబర్ ఇచ్చి ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి, అలాగే వెబ్ ల్యాండ్ లోమ్యుటేషన్ అప్డేట్ చేయించుకోవాలి మరియు చివరగా నమోదు ప్రక్రియలో ఆటంకాలు రాకుండా ఖాతా సంఖ్యను ముందస్తుగా ధ్రువీకరించుకొని రావాలిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి కమిషన్ ను వెంటనే ప్రకటించాలి

**- ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ డిమాండ్**





**మడకశిర ఫిబ్రవరి 26 సీమ వార్త:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఈనెల 26,27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర తాలూకా కేంద్రంలో జిల్లా కార్యదర్శి లతా రామకృష్ణ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సి తో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను వంచన చేస్తుందన్నారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేడు ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుంది. జులై 2023 నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్ను కూడా నియమించకపోవడం శోచనీయం. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శులు లతా రామకృష్ణ, ఎంజారప్ప మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని, నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలని,ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ వర్తింపజేయాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వెంటనే చెల్లించాలని, పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కౌన్సిలర్ జయరాం రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులు రఘునాథరావు తిప్పేస్వామి సీనియర్ నాయకులు బసవలింగప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాపులు భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలని, పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలని, మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు మునిసిపల్ ఉపాధ్యాయులనే ఎంఈవోలుగా నియమించాలని, పెన్షనర్లకు 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గవ్వల రామకృష్ణ ,రంగన సుబ్రహ్మణ్యం ఏపీ ఎన్జీవో కార్యదర్శి హరి మడకశిర మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధార్థ రవి ప్రసాద్ అమరాపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయప్ప అశోక్ గుడిబండ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ బంగారు లింగ రొల్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ ఆంజనేయులు ఆగలి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేష్ ప్రశాంత్ సీనియర్ నాయకులు సాయి శివ బాల మురళి రఘువీర్ సోమశేఖర్ వెంకటేశు లు మహేష్ గోవిందప్ప పుష్పలత రమాదేవి భాగ్యలక్ష్మి రంగలక్ష్మి రామలక్ష్మి హేమలత అనిత, నాగరాజు మరియు వందమంది ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం తహసిల్దార్ కార్యాలయ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ కివినతి పత్రం సమర్పించడం జరిగింది.

## బాధితునికి సహాయం చేయకుండా వెళ్లిపోయిన ట్రాక్టర్ వాహనదారుడు

**- కింద పడ్డ వాహనదారుని పై వెళ్లిన ట్రాక్టర్**








**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 26 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి కళాజ్యోతికి వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనం నుండి కిందపడిన వ్యక్తి పై సిమెంట్ ఇటుకలు తీసుకువెళ్తున్న ట్రాక్టర్ వెళ్లడంతో తీవ్ర గాయాలైన వ్యక్తిని స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. గాయాల పాలైన బాధితునికి ఎటువంటి సహాయం చేయకుండా వెళ్లిపోయిన ట్రాక్టర్ వాహనదారుడు. బాధితుడు ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన గజ్జల భరత్ కుమార్ (31) తండ్రి గజ్జల బాబు. బాధితునికి భార్య ఇద్దరు పిల్లల కలరు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు భరత్ కుమార్ ని పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ధర్మవరం ఆర్డీవో, ఎంపీడీవో, డీఎస్పీలు బదిలీ

**- వెంటనే రిలీవ్ కావాలని హైకోర్టు ఆదేశాలు.**








**ధర్మవరం ఫిబ్రవరి 26, సీమ వార్త;** ధర్మవరం ఆర్డీవో మహేష్ , ఎంపీడీవో సాయి మనోహర్, డి.ఎస్.పి హేమంత్ కుమార్ ను వెంటనే రిలీవ్ చేయాలని హైకోర్టు బదిలీ వేటు వేసింది. వివరాలలోకి వెళితే రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి వీరికి ఉత్తర్వులు రావడం జరిగిందని, అమరావతి లోని జిఏడీలో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీఎస్పీ హేమంత్ కుమార్ మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేసుకోవాలని పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు అధికారులు 2018 గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా పోస్టులకు ఎంపిక కావడం జరిగిందని, ఉద్యోగ ఎంపిక విషయంలో కొన్ని అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎంపికైన అభ్యర్థులను షిట్ విచారణ నిమిత్తం కీలక పోస్టుల నుంచి అప్రధాన్య పోస్టులకు మార్చాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. మొత్తం మీద ధర్మవరంలో ముగ్గురు అధికారులు బదిలీ కావడంపై పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ముగ్గురు అధికారులు తమదైన శైలిలో అటు ప్రజలకు న్యాయాన్ని చేకూరుస్తూ, మంచి గుర్తింపు కూడా పొందారు.

## నియమ నిబంధనల ప్రకారమే ప్రైవేట్ ఆసుపత్రులు నడుపుకోవాలి.

**- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి.**



**ధర్మవరం ఫిబ్రవరి 26, సీమ వార్త :** ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారమే ప్రైవేట్ ఆసుపత్రులు నడుపుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు వారి కార్యాలయంలో పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల అధినేతల, డాక్టర్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ , జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఆదేశానుసారము సమావేశం నిర్వహించి పలు విషయాలను తెలియజేశారు. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఉండాలి, అలాగే అనుమతి ఉండాలి, హాస్పిటల్స్ లో పనిచేయుచున్న డాక్టర్లు క్వాలిఫికేషన్ బట్టి వారు సేవలు అందించాలని, క్వాలిఫికేషన్ లేని సేవలను అందించకూడదని తెలియజేశారు.అలాగే పిసి పిఎన్డిటి యాక్ట్ ప్రకారం స్కానింగ్ సెంటర్లను నడుపుకోవాలని సూచించారు. అలాగే హాస్పిటల్స్ నందు ల్యాబ్ లకు కూడా అనుమతి తీసుకుని క్వాలిఫైడ్ ల్యాబ్ టెక్నీషియన్స్ను పెట్టుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి హాస్పిటల్ పరిశుభ్రంగా ఉంచుకొని పట్టణ ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి పాల్గొన్నారు. తదుపరి ప్రవేట్ డాక్టర్స్ అందరూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భాగ్యలక్ష్మి కి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# మునిసిపల్ ఆదాయాన్ని పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.

- పట్టణంలో మంచినీటి వృధాను అరికట్టండి.
- ఫ్లెక్సీల నిర్వహణలో మున్సిపల్ అధికారులు నియమ నిబంధనలతో ఆదాయాన్ని పెంచండి.
- మున్సిపల్ పన్నుల వసూలులో అధికారులు నిబద్ధతతో ఉండాలి .
- కౌన్సిల్ హాలులో కౌన్సిలర్లు డిమాండ్.





**ధర్మవరం ఫిబ్రవరి 26, సీమ వార్త;** ధర్మవరం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పట్టణ సమస్యల పరిష్కారం పై కౌన్సిలర్లు తమదైన శైలిలో వ్యవహరించారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచే విధంగా అధికారుల కృషి ఎంతో అవసరమని, పట్టణములో నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని, ఫ్లెక్సీ నిర్వహణలో నియమ నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, మునిసిపల్ పన్నుల విషయంలో అధికారులు సిబ్బంది వేగవంతాన్ని పెంచాలని కౌన్సిలర్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 28 అంశాలతో పాటు టేబుల్ ఎజెండాను కూడా ఆమోదించే దిశలో చదివారు. కానీ అజెండాలోని పలు అంశాలపై కౌన్సిలర్లు తమ ఆమోదాన్ని తెలపలేదు. ఇందులో ,2 వ,3 వ,5 వ, 6వ,7 వ, 8వ,15 వ,16 వ,21 వ అంశాలను కౌన్సిలర్లు తిరస్కరించారు. మిగిలినవి ఆమోదించారు. తదుపరి పట్టణ వార్డు సమస్యలపై, అజెండాలోని పలు అంశాలపై వివిధ కౌన్సిలర్లు తమ అనుమానాలను బయట పెట్టారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జయరాం రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, నందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్ , గజ్జల శివ, రమాదేవి, మేడాపురం వెంకటేష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, పెనుజూరు నాగరాజు మాట్లాడుతూ, ఫ్లెక్సీల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా న్యాయం ఉండాలని, వైఎస్ఆర్సిపి ఫ్లెక్సీలు పెడితే తొలగించడం లాంటివి ఇకముందు జరిగితే, బాధ్యత మున్సిపల్ అధికారులు దేనిని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కలు ఎవరినైనా కరిస్తే డబ్బులు మున్సిపల్ కార్యాలయం ఇస్తుందా, పాలకవర్గం ఇస్తుందా అని అడిగారు. అజెండాలోని మూడవ అంశంలో సరైన క్లారిటీ ఇవ్వాలని కౌన్సిలర్లు భీష్మించుకున్నారు. ఈ ఆటో వ్యవస్థ పై సరైన నిర్వహణ, వాటి వివరాలు తెలపాలని అడిగారు. ఆరవ అంశంలో యోగ డే సందర్భంగా మొత్తం లక్షల్లో ఖర్చు మున్సిపల్ కార్యాలయమే పట్టించుకోవాలా, ఇతర ప్రభుత్వ విభాగాలకు వర్తింపు లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈ విధంగా ప్రతిదీ మున్సిపల్ కార్యాలయమే చెల్లిస్తే భారీ లోటు తప్పదని వారు తెలిపారు. తదుపరి బండ గుంత విషయంలో పట్టణంలో ఉన్నటువంటి వేస్ట్ మట్టిని రాళ్ళను ఆ గుంతలోనే వేయాలన్న నిబంధన, నేడు టాక్టర్లు వాళ్లు మరిచారని, దీనివల్ల ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అపరిశుభ్రత తాండవిస్తోంది అని తెలిపారు. కావున ట్రాక్టర్ల వాళ్లతో సమావేశాన్ని నిర్వహించి అందులోనే వేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అంతేకాకుండా రక్షణ గోడకు మున్సిపల్ నిధులు ఖర్చు పెట్టకుండా ఆ స్థల యజమానితోనే పెట్టించారని తెలిపారు. శానిటరీ పూర్తి స్థాయిలో పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా వార్డులలో రెండు నెలలకు ముందు రోడ్డు వేశారు అప్పటికే అది చీలిక వ్యవస్థ ఏర్పడింది, కనీసం ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే మున్సిపాలిటీ కు నష్టం వచ్చిందని తెలిపారు. కళాజ్యోతి సర్కిల్ నుండి ఎర్రగుంట వరకు గల రహదారిలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతూ అనేకమంది మృతి చెందుతున్నారని, వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కదిరి రైల్వే బ్రిడ్జ్ 20 నెలలు కావస్తున్నా కూడా ఇంకను పనులు చేపట్టలేదని, అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చొరవతో నిర్మాణం జరిగిన కూడా నేటికీ పనులు నోచుక పోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి చెల్లించే విద్యుత్ బిల్లులను ఆదాయాన్ని పెంచుకొని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నీటి వృధా కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. డివైడర్లలో గల చెట్లు ఎండిపోతున్నాయని నీటి సరఫరా చేయాలని తెలిపారు. వాటర్ ప్లాంట్ లో ఫిల్టర్ చేయకుండా నీటిని విక్రయిస్తున్నారని, దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. కావున అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి పరిష్కరించాలని తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకం అధికమైందని, పూర్తి నివారించే చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా పాల డైరీ కేంద్రాలలో కల్తీ జరుగుతోందని, గత రెండు సంవత్సరాల కిందట ఫుడ్ ఇన్స్పెక్టర్లు మూడు పాల కేంద్రాలపై దాడులు జరిగి జరిమానాలు విధించారని వారు గుర్తు చేశారు. కానీ పూర్తి స్థాయిలో డైరీ కేంద్రాలపై నిఘా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో నీటి కుళాయిల అనుమతులతో కూడినటువంటి మాత్రమే ఉండాలని, అనధికారికంగా ఉన్న కొళాయిలను వెంటనే గుర్తించి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో కొంతమంది కొళాయి పైపు కనెక్షన్ నిమిత్తం సిసి రోడ్డును తొవ్వి, మరల వాటిని మర్చిపోవడంలో గుంతలు పడి ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తదుపరి కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య సమాధానమిస్తూ, తప్పక వాటిపై చర్యలు తీసుకొని వచ్చే కౌన్సిల్ సమావేశంలో పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు. నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట రమణయ్యకు కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు జయరాం రెడ్డి, షమీయాబేగం, కో ఆప్షన్ నెంబర్లు, కౌన్సిలర్లు, పురపాలక వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పీడీ ప్రమీల అవినీతి అక్రమాలపై బిఎస్పీ అలుపెరగని పోరాటం.

- తప్పుడు పత్రాలతో ఫిర్యాదులను మూసివేయడం ఏమిటి.
- ధర్మవరం బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ ఆగ్రహాశీ.



**ధర్మవరం ఫిబ్రవరి 26, సీమ వార్త;** శ్రీ సత్యసాయి జిల్లా మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి బయటపడే వరకు మా పోరాటం కొనసాగుతుందని ధర్మవరం బిఎస్పీ నియోజకవర్గ బాధ్యులు సాకే వినయ్ కుమార్ తెలిపారు. ధర్మవరం ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ఎస్సీ జన సంఘం రాష్ట్ర బాధ్యులు మాల్యావంతం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పీడీ ప్రమీలపై పోషకాహార పంపిణీ బిల్లుల వ్యవహారాల్లో అవినీతి జరుగుతున్నట్లు ఇప్పటికే డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన విచారణ జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఫిబ్రవరి 17న తాను కేవలం పుట్టపర్తి కార్యాలయానికే వెళ్లినప్పటికీ, సీకేపల్లి, హిందూపురం, ఓబులదేవర చెరువు మరియు ధర్మవరం ప్రాంతాలను కూడా సందర్శించినట్లు అధికారులు తప్పుడు రికార్డులు సృష్టించారని ఆరోపించారు. అంతేకాకుండా, ఫిర్యాదుదారుడైన తన అనుమతి లేకుండానే పి జి ఆర్ ఎస్ వ్యవస్థలో ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్లు నమోదు చేసి కేసును మూసివేయడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని తీవ్రంగావిమర్శించారు. ఈ సందర్భంగా మాల్యావంతం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, విచారణ లేకుండానే తప్పుడు రికార్డులతో క్లీన్ చిట్ ఇచ్చుకోవడం అంగీకారయోగ్యం కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా దళిత, బహుజన సంఘాలతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్వతంత్ర థర్డ్ పార్టీ విచారణ జరిపించి నిజానిజాలు బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు విజయ్ కుమార్, గణేష్ మరియు ఎస్సీ జన సంఘం నాయకులు శీను, గణేష్, నరేంద్ర పాల్గొన్నారు.

# హంద్రీనీవా-పీఏబిఆర్ కాలువల్ని అనుసంధానం చేయండి

....అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

....సాగునీటి సమస్యలపై మరోసారి వాణి వినిపించిన పరిటాల సునీత

....హంద్రీనీవా ద్వారా పలు చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి



**పుట్టపర్తి డెస్క్ ఫిబ్రవరి 26 సిమ వార్త.** హంద్రీనీవా-పీఏబిఆర్ కాల్వలను అనుసంధానం చేసి నిర్దేశిత చెరువులకు సాగునీరు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి రాప్తాడు నియోజకవర్గంలో సాగునీటి సమస్యలపై తన వాణి వినిపించారు. జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ పిఏబిఆర్ కుడి కాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని చెరువులకు ప్రతి ఏటా నీరు విడుదల చేస్తున్నా.. ఎప్పుడూ కనీసం 30శాతం కూడా ఇవ్వలేదన్నారు. దీని వలన రైతులకు నిరాశ మిగులుతోందని పంటలు నష్టపోతున్నారన్నారు. అందుకే ఆత్మకూరు మండలంలోని హంద్రీ-నీవా ప్రధాన కాలువ నుంచి అదే మండలంలోని పీఏబీఆర్ కుడి కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు చేస్తే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని సుమారు 50చెరువులకు సాగు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఆత్మకూరు మండలం వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు నీరందిస్తే.. 5వందల ఎకరాల్లోని వంద బోరుబావులకు ఉపయోగం చేకూరుతుందన్నారు. బండమీదపల్లి చెరువుకు వస్తున్న పిల్ల కాలువ నుంచి 2కిలోమీటర్లు కొత్తగా కాలువ ఏర్పాటు చేస్తే.. పాలబావి, చెర్లోపల్లి, చాపట్ల, మరూరు, ముక్తాపురం చెరువులకు నీరు అందించవచ్చన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పిల్ల కాలువ ద్వారా కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం చెరువుకు నీరు ఇస్తే వెంకటంపల్లి, ఓబులంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలయిపల్లి, పెద్ద మొగలయిపల్లి, మేడాపురం, కనుముక్కల, వెల్దుర్తి గ్రామాల రైతులకు ఉపయోగం చేకూరనుందన్నారు. ఈ కాలువ నిర్మాణానికి 6కోట్ల 30లక్షలతో అంచనాలు కూడా తయారు చేశారని.. వీటికి నిధులు అందించాలని కోరారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు పనులు పునఃప్రారంభంతో పాటు రైతులకివ్వాల్సిన పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ప్రాజెక్టు 2018లో ప్రారంభించగా.. జగన్ రెడ్డి వచ్చాక అన్ని పనులు ఆగిపోయాయని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు...

## మండల కాపు అధ్యక్షునిగా జీ బీ నరేష్



**కాపునాడు** :రొద్దం మండల అధ్యక్షునిగా లక్కసానిపల్లికి చెందిన గాజుల బలిజ నరేష్ ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్, కాపునాడు రాయలసీమ అధ్యక్షుడు పూల పాండురంగప్ప ప్రకటించినట్లు నరేష్ తెలిపారు.. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అధిక సీట్లకు కృషి చేస్తానని వారందరినీ గెలిపించుకుంటామని నరేష్ తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి నీ ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అలాగే పేద విద్యార్థుల చదువు కోసం ఆదుకుంటామని,బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నరేష్ తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన కాపునాడు రాయలసీమ కోఆర్డినేటర్ తోట నందిని గారికి పెనుగొండ కాపునాడు అధ్యక్షుడు నరేంద్ర రాయల్ గారికి కడపల్లి శ్రీనివాసులు గారికి బలిజ బాంధవులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.మండల వ్యాప్తంగా కాపు కులము లో ఎంతో మంది సామాన్య కుటుంబాలు ఉన్నాయని, వారు ఓ సీ కావడముతో వారికి స్కూల్ ఫీజులు చెల్లించలేఖ ఉన్నత చదువులకు వెళ్లలేక కూలి పనులు చేసుకొంటున్నారని అలాంటి వారినీ ఆదుకోవడం చాలా అవసరము అని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ప్రభుత్వము తరుపున ఆదుకోవడం కోసము ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్తామన్నారు. భూములు లేక పోయిన వారు ఓ సీ కోటాలో ఉండడముతో రిజర్వేషన్ కోటాకు దూరామవుతున్నారని గుర్తు చేశారు. రొద్దం మండలములో ఎన్నికల విషయములో గుర్తింపు లేదని రిజర్వేషన్ వచ్చేలా ప్రయత్నం చేసి కాపులుకు గుర్తింపు తీసుకురావాలని నేను అందుకోసం కష్టపడతానని తెలిపారు. ఈ సందర్భంగా మండలములోని కాపులందరు ఒక సన్మానం సభను ఏర్పాటు చేసి నరేష్ నీ ఘనంగా సత్కరించాలని మండలములోని కాపు కులస్థులు ముఖ్య నేతలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంత రోగులకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు





**మడకశిర ఫిబ్రవరి 26 సీమ వార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు కలిగిస్తాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని అమరాపురం రోడ్డులో నూతనంగా లో గణేష్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవం , ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మునిసిపల్ చైర్మన్ నరసింహా రాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, డీలర్ నరసప్ప, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆటలో...సునీత సై అట..!!

....2వ రోజు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

...ఇందిరాగాంధీ, ఇండోర్ స్టేడియంలలో క్రీడా పోటీలు

.....తోటి శాసనసభ్యులతో కలిసి క్రీడల్లో పాల్గొన్న సునీత





**పుట్టపర్తి ఫిబ్రవరి 26 సీమ వార్త :** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో రెండవ రోజు కూడా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన పోటీల్లో మ్యూజికల్ చైర్, పికిల్ బాల్ టెన్నిస్, టెన్నికాయిట్ వంటి క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్, క్యారమ్స్ పోటీల్లో కూడా ఎమ్మెల్యే సునీత తోటి శాసనసభ్యులతో కలసి పాల్గొన్నారు. తాను ఉత్సాహంగా పోటీల్లో కనిపించడమే కాకుండా తోటి శాసనసభ్యులను ప్రోత్సహిస్తూ మైదానంలో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తనకు క్రీడలు అంటే ఇష్టమే అయినప్పటికీ గతంలో ఎప్పుడూ పాల్గొనలేదన్నారు. తమ పిల్లలు క్రీడా పోటీల్లో పాల్గొన్నప్పుడు వారిని చూసి ఆనందిస్తుంటానన్నారు. కానీ తొలిసారి ఇలా ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా ఐకమత్యంగా కలిసి క్రీడా పోటీలు ఆడటం ఒక ప్రత్యేక అనుభూతినిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక స్నేహపూర్వక వాతావరణం ఉండేలా ఈ పోటీలు సాగుతున్నాయన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా అంతా ఉత్సాహంగా ఇక్కడ కనిపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే పాఠశాల వార్షికోత్సవం



మడకశిర ఫిబ్రవరి 26 సీమ వార్త :మండల పరిధిలోని కే గుండుమల గ్రామంలో గురువారం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించిన చదువుల తల్లి శ్రీ సరస్వతి మాత పూజా అలాగే స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర మండల క్లస్టర్ కో కన్వీనర్ మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప , టీఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు లోకేష్, గుండుమల పంచాయతీ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు . పాల్గొన్నారు.

## ప్రధాని ధన ధాన్య కృషి యోజన అమలుపై . సమీక్ష



**పుట్టపర్తి ఫిబ్రవరి 26 సీమ వార్త:** క్షేత్రస్థాయిలో రైతులకు పథకాలను మరింత చేరువ చేయాలి. (ఐజ+టూ-1694), ఆధునిక సాగు పద్ధతులపై దృష్టి.చియా పంటను జిల్లా అంతటా విస్తరించేలా ప్రణాళికలు.అమలవుతున్న ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకంపై కేంద్ర పర్యవేక్షణ అధికారి సిద్ధార్థ జైన్ గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్ శ్యాం ప్రసాద్ వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల ప్రగతిని ఆయన అంచనా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరిస్తూవేరుశనగ:వంటి కొత్త రకాల విత్తనాలు, జిప్సం వాడకం ద్వారా దిగుబడి పెరుగుతోందని.మొక్కజొన్న డ్రిప్ సాగు పద్ధతులను ప్రోత్సహించడం వల్ల రైతులు అధిక లాభాలు గడిస్తున్నారని ఉద్యానవన శాఖ మామిడి కాయలకు కవర్లు తొడగడం వల్ల నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధర లభిస్తోందని, పశుసంవర్ధక శాఖ పాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,జిల్లాలో సాగవుతున్న చియా పంటను అన్ని మండలాలకు విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని. ఈ సందర్భంగా కేంద్ర అధికారి సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులు అవలంబిస్తున్న ఉత్తమ సాగు పద్ధతులను సేకరించి, వాటిని ఇతర రైతులకు కూడా తెలియజేయాలని ఆదేశించారు. విత్తనాలు, ఎరువులను సొసైటీల ద్వారా సకాలంలో అందించాలని సూచించారు.ఈ కార్యక్రమము లో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యాన అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక అధికారి సుభాదాసు, కోఆపరేటివ్ అధికారి కృష్ణా నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, పట్టు పరిశ్రమ అధికారిణి శోభారాణి అధికారులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో 'ట్రిపుల్ ఎస్'బ్యాడ్మింటన్ అకాడమీ.

..... ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**పుట్టపర్తి ఫిబ్రవరి 26 సీమ వార్త.:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 'ట్రిపుల్ ఎస్ బ్యాడ్మింటన్ అకాడమీ' ఘనంగా ప్రారంభమైంది. ఉజ్వల ఫౌండేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ఇండోర్ క్రీడా కేంద్రాన్ని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ బాబు సంయుక్తంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి అకాడమీని ప్రారంభించారు. అతిథులు స్వయంగా బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు "నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం. పుట్టపర్తిలో ఇటువంటి మంచి వాతావరణంలో అకాడమీ ఏర్పాటు చేయడం సంతోషకరం,అకాడమీ నిర్వాహకులు కనకంటి నిరంజన్ రెడ్డి, నంజి రెడ్డిలను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





.

# బాబా డ్రీమ్ ప్రాజెక్టు లను కొనసాగించండి.

.....జిల్లా పరిషత్ నుంచి తొలగించి సత్యసాయి ప్రాజెక్ట్ లోనే కొనసాగించండి.

....ఆ ప్రాజెక్టు కింద పని చేసే 596 మంది కార్మికులకు న్యాయం చేయాలి.

..... అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

....సత్యసాయి గ్రామీణ త్రాగునీటి పథకంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి.



**పుట్టపర్తి ఫిబ్రవరి 26 సీమ వార్త.** రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారు త్రాగునీరు కల్పించాలని త్రాగునీటి కొరత తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు సత్యసాయి సప్లై వాటర్ ప్రాజెక్టును బాబా గారు తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సత్యసాయి త్రాగునీటి పథకం లో ఎదురవుతున్న ఇబ్బందులను కార్మికుల సమస్యలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారు ప్రజలకు కలియుగ ప్రత్యక్ష దైవమన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో నీటి దాహార్తిని తీర్చడానికి సత్యసాయి వాటర్ ప్రాజెక్టును ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి 1997లో ఆనాడు ప్రారంభించారన్నారు. ఈ ప్రాజెక్టు కింద 273 వ్యక్తిగత ప్రాజెక్టులు 19 ఇతర స్కీములు మరో 5 మిగతా స్కీమ్ లు కొనసాగుతున్నాయి ఇందులో 1341 గ్రామాలకు 16.41 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందిస్తోందన్నారు. అయితే ఈ సత్యసాయి ప్రాజెక్టును ఈ మధ్య జిల్లా పరిషత్ బోర్డు కు అప్పగించడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగే అవకాశం తక్కువగా ఉందని ప్రజల్లో ఆందోళన కలుగుతుందన్నారు. జిల్లా పరిషత్ కింద ఈ ప్రాజెక్టు ఉంటే నిర్వహించడం కూడా ఎంతో కష్టమన్నారు. మరి ముఖ్యంగా ఈ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు అనేది భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ప్రభుత్వం తక్షణం సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టును జిల్లా పరిషత్ నుంచి తొలగించి తిరిగి సత్యసాయి త్రాగినీటి పథకంగా కొనసాగించేలా చేసి అందులో పని చేస్తున్న 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# జనం కోసం... జనంలో జనసేన..!!

.....గుంతకల్ లో ఉద్యమంలా జనసేన "ఉద్యమి" (క్రియాశీలక సభ్యత్వ నమోదు) కార్యక్రమం

.....పండుగల సభ్యత్వ నమోదు... కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ జనసేన పార్టీ.... గుంతకల్ జనసేన నేత వాసగిరి మణికంఠ





**గుంతకల్లు ఫిబ్రవరి 26 సీమ వార్త:** గుంతకల్ నియోజకవర్గం, గుంతకల్ పట్టణం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ప్రజల మధ్యలో జనసేన పార్టీ "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పార్టీకి చేర్చి మరింత బలోపేతం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. అనంతరం గుంతకల్ పట్టణంలో పర్యటించి దుకాణదారులు, చిరు వ్యాపారులను కలుసుకొని జనసేన పార్టీ సిద్ధాంతాలు, సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. పలువురు వ్యాపారులు, యువత, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం నమోదు చేసుకోవడం ఆనందంగా ఉంది అని. వారికి స్వయంగా సభ్యత్వం నమోదు చేసి అభినందనలు తెలియజేశారు. అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం జనసేన కుటుంబంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ గుంతకల్ నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల కోటేశ్వరరావు, ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుంకర నాగరాజు, మైనార్టీ నాయకుడు దాదు, రమేష్ రాజ్, రామకృష్ణ, ముద్దులాపురం ప్రసాద్, దోసెలోడికి మల్లీ తదితరులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాలపై అవగాహన..

**గాండ్లపెంట, ఫిబ్రవరి 26 సీమవార్త:** యువతీ యువకులకు బాల్యవివాహాలు చేస్తే ఎదురయ్యే అనర్థాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని సోమయాజుల పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఈ బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మారుతి మహేశ్వర్ బాల్య వివాహాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువతీ యువకులకు బాల్యవివాహాలు చేయరాదన్నారు. దీంతో అవగాహన లోపం వల్ల కుటుంబంలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలన్నారు. అంతేకాకుండా చదువుకునే వయసులో చిన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయరాదని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని బాగా చదివించుకోవాలని సూచించారు. పుట్టింటికి ఆడబిడ్డ ప్రాణదీపం, మెట్టింటికి మణిద్వీపం లాంటిదని కొనియాడారు. అంతేకాకుండా ఆడబిడ్డ భారం కాదని, దేవుడిచ్చిన వరంగా ప్రతి ఒక్కరూ ఆడబిడ్డను భావించాలన్నారు. కావున బాల్య వివాహాలు చేస్తే నేటి సమాజంలో ఎదురయ్యే అనర్థాల గురించి వైద్యాధికారి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఉపేంద్ర రెడ్డి, ఆరోగ్య సిబ్బంది శ్రీనివాసరెడ్డి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



. ఫోటోడ.బాల్య వివాహాలపై అవగాహణ కల్పిస్తున్న వైద్యాధికారి

# హంద్రీనీవా కాలువ పనులు వేగవంత. జిల్లా కలెక్టర్.





**పుట్టపర్తి ఫిబ్రవరి 26 సీమ వార్త:** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువ ద్వారా 195 చెరువులను నింపే ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి నియోజకవర్గం లో కాలువ పనులు ,పంప్ హౌస్‌లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

హంద్రీ-నీవా కాలువ యొక్క 344.90 కిలోమీటర్ (జనకంపల్లి - పుట్టపర్తి రోడ్డు) వద్ద పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కాలువ వెడల్పు, నీటి సామర్థ్యం మరియు ప్రవాహ వేగంపై ఎచీూా ఎస్.ఈ (ూ.జు.) రాజ్‌స్వరూప్ వివరణ ఇచ్చారు.కాలువలోని ూబి3 (343.250 కి.మీ) రెగ్యులేటర్ వద్ద పనులను పరిశీలించారు. ఈ ూబి3 ద్వారా సుమారు 143 చెరువులకు నీరు అందించే అవకాశం ఉన్నందున, ఆ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జానకంపల్లి వద్ద ఉన్న పంప్ హౌస్-3 , యార్డ్ పనులను తనిఖీ చేశారు. అక్కడ ఉపయోగిస్తున్న పైపులు, వాటికి వేస్తున్న కోటింగ్ పెయింట్ యొక్క మందం (ఝ్రఅఎఎఅవం) మరియు ఇతర నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించి, పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమము లో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఎస్.ఈ. రాజ్‌స్వరూప్, ఈ.ఈ. గిరిధర్ రెడ్డి , ఏ.ఈ.ఈ.లు ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు

## నగరంలో ట్రాఫిక్ సమస్యకు దశలవారీ పరిష్కారం
## ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రజాభిప్రాయ సభలో ఎస్పీ డా. సుమన్ పన్నేకర్

**బళ్లారి, ఫిబ్రవరి 26 సీమవార్త:** నగరంలో ట్రాఫిక్ సమస్య, క్రమబద్ధీకరణకు దశలవారీ పరిష్కారం కనుగొని, ట్రాఫిక్‌ను సజావుగా ఉండేలా చూస్తామని జిల్లా ఎస్పీ డా. సుమన్ డి. పన్నేకర్ అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, దీనివల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కారాలను చర్చించడానికి జిల్లా పోలీసు శాఖ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గురువారం బి డి ఏ ఏ గ్రౌండ్ హాల్‌లో నిర్వహించిన ట్రాఫిక్ ప్రజా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.





ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి అన్ని విభాగాలు, ఆటో, లారీ, కిరాణా దుకాణం-వీధి వ్యాపారులు మరియు వివిధ సంస్థలు సహకారం అవసరమన్నారు. నగరంలో ట్రాఫిక్‌కు సంబంధించిన సమస్యలను తెలుసుకునేందుకు ఈ సమావేశం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆమె చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తెలుసుకున్న అనంతరం దశలవారీ పరిష్కారం కనుగొని, ప్రజల సంచారానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని వెల్లడించారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా ప పాటించడంతోపాటు వాహనాలు నెమ్మదిగా నడపాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకూడదు. నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి జిల్లా పోలీసు శాఖతో స్వచ్ఛందంగా ట్రాఫిక్ వార్డెన్లుగా పనిచేసే అవకాశం ఇస్తున్నట్లు, ఆసక్తి ఉన్నవారు పేర్లు నమోదు చేసుకోవచ్చని ఎస్పీ చెప్పారు.

కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్కిల్‌లు, ఏరియాల్లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో పూర్తవుతాయని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పి. గాదెప్ప అన్నారు. దీనికి అందరి సహకారం అవసరమని చెప్పారు. నగరంలో ఆటో డ్రైవర్లు నెమ్మదిగా నడపాలి. వారు అకస్మాత్తుగా బ్రేక్ వేయకూడదు లేదా వారి వెనుక ఉన్న రైడర్లకు ఇబ్బంది కలిగించకూడదు. అందువల్ల, వారు నెమ్మదిగా నడపాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి మరియు అనుబంధ చర్యలు తీసుకోవడానికి మహానగరపాలికే యంత్రాంగం ప్రాంతీయ రవాణా శాఖ మరియు పోలీసు శాఖతో చర్చించనుందని ఆయన అన్నారు.

**ప్రజల నుండి అభ్యర్థన:**
అవసరమైన చోట, నగరంలో తగిన ప్రదేశాలను గుర్తించి, ఆటో స్టాండ్‌లను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ రద్దీ ఉన్న నగరంలోని వివిధ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి. సాయంత్రం వేళల్లో నగరం వెలుపల ఉన్న లేఅవుట్లలో మద్యం సేవించే కేసులు, రాత్రిపూట దొంగతనాలు పెరుగుతున్నాయి. అందువల్ల, లేఅవుట్ యజమానులకు సిసిటివి మరియు సెక్యూరిటీ గార్డులను నియమించాలని తగిన ఆదేశాలు ఇవ్వాలి. నగరంలో అనధికార కార్యకలాపాలను అరికట్టాలని ఒక ప్రజాప్రతినిధి సమావేశంలో అన్నారు.

నగరంలోని బెంగళూరు రోడ్డులోని ఫుట్‌పాత్‌ను వీధి వ్యాపారులు ఆక్రమించారని, దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని మరో ప్రజాప్రతినిధి అన్నారు. పండ్ల వ్యాపారులు తమ బండ్లతో అధిక శబ్దం చేస్తున్నారని, లౌడ్ స్పీకర్లను ఉపయోగిస్తున్నారని, దీనివల్ల ప్రజలకు కూడా అసౌకర్యం కలుగుతోందని అన్నారు. ప్రభుత్వ బస్సులు రోడ్ల మధ్యలో యాదృచ్ఛిక ప్రదేశాలలో పార్కింగ్ చేస్తున్నాయని, దీనివల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. వీటన్నింటికీ తగిన పరిష్కారం కనుగొనాలని సమావేశంలో ప్రతిపాదించారు. నగరంలో 20 మందికి పైగా మహిళలు పర్మిట్‌లతో పండ్లు మరియు కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. కానీ అమ్మడానికి సరైన స్థలం లేదు, ఒక మహిళా వ్యాపారి మాకు వ్యాపారం చేయడానికి తగిన స్థలాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నగరంలోని వివిధ లేఅవుట్ల ప్రధాన రహదారులపై రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వీటిని వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఒక ప్రజాప్రతినిధి సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.ఎస్. మంజునాథ్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ కె.పి. రవికుమార్ పాల్గొన్నారు. నవీన్ కుమార్, ప్రాంతీయ రవాణా అధికారి నిజాముద్దీన్ షరీఫ్, ప్రజా పనుల శాఖ ఇంజనీర్ బాసరెడ్డి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రుద్రప్ప, కె.కె.ఆర్.టి.సి., కె.ఇ.బి అధికారులు, బళ్లారి వాణిజ్య మండలి అధ్యక్షుడు, కిరాణా దుకాణాల వ్యాపారులు, ప్రైవేట్ బస్సు యజమానులు-డ్రైవర్లు, లారీ సంఘం అధ్యక్షుడు మరియు సభ్యులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు మరియు యజమాని-డ్రైవర్లు, టాక్సీ సంఘం అధ్యక్షుడు మరియు యజమాని-డ్రైవర్లు, వీధి వ్యాపారులు , ప్రజలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2026 పోస్టర్
# రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్

**కరీంనగర్ :** వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మిని స్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు.



విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పత్రిక ప్రకటన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**రామగుండం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కుమ్మెర ఘటనపై తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తీవ్ర ఆగ్రహం.

**ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి**




**జయశంకర్ భూపాలపల్లి :** కుమ్మెర మల్లన్న జాతరలో 2 నెలల పసి పాపను కాలుతో తొక్కి చంపిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడుతూ...కులం పేరుతో కులాహంకరం. కులం అంటే ఏంటో తెలియని వయసు దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు గుడిలోకి అడుగుపెట్టింది అని ఆ తల్లికి ఆమె చేతిలో ఉన్న 2నెలల పాపకు ఈ అగ్రవర్ణ రెడ్ల కులస్తుల సమాజం చేసిన అన్యాయం ఇది అంతే కాకుండా ఈ వ్యవస్తలు ఎవరికోసం పని చేస్తున్నాయి అని మండ్డిపడ్డారు ఆ పాప చావుకు కారణం ముమ్మాటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ హత్యగా ఎరుకల సంఘం తరుపున తీవ్రంగా కండ్డీస్తున్నాం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పాప చావుకు కారణమైన వారిని వెంటనే ఉరి తియ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం లేకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తాం అని హెచ్చరిస్తున్నాం అంతేకాకుండా అధికార పార్టీ అండ ఉందని బీసీ కులాలపై అలాగే ఎస్సి, ఎస్టీ కులస్థులను తక్కువ జాతి కులస్థులని అగ్రవర్ణ కులస్థులు దాడికి దిగితే కాలు కింద వేసి తొక్కుతాం అని హెచ్చరించారు.

## దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండిలి

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.14.20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. శ్రీ పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయంకి అదనంగా గాలిగోపురం, రోడ్డు, భజన మందిరం, శ్రీదేవి భూదేవి మందిరాలు నిర్మాణం, ధ్వజస్తంభం, లక్ష్మీదేవి దేవాలయ నిర్మాణం, రాజగోపురం, ప్రాకారం, ఫ్లోరింగ్ కోసం రూ.5.86 కోట్లు మంజూరు చేయాలని కోరారు. రామగిరి మండలం నసనకోట శివాలయం, వెంకటాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, గంగంపల్లి తండాలో ఉన్న మారెమ్మ గుడి, ఎస్సీ కాలనీ మాదాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, అలాగే చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం శివాలయం, ఆత్మకూరు మండలం తలుపూరు పెద్దమ్మ అమ్మవారి దేవాలయాలు నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డిలో ఉన్న అశ్వర్థ నారాయణస్వామి ఆలయం మరమ్మత్తులు, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిధులు అవసరం అన్నారు. నియోజకవర్గంలోని 6మండలాల్లోని దేవాలయాలకు ధూప దీప నైవేద్యం, అర్చకుల జీతాల కోసం కమిషనర్ కి నివేదికలు పంపామన్నారు. నియోజకవర్గంలో 45 భజన మందిరాలను మంజూరు చేసి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సునీత వినతులపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ని శాసనసభ స్పీకర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఇద్దరు మంత్రులుగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో ఆసుపత్రుల నిర్మాణాలు కోసం అవసరమైన నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో రాప్తాడులో చాలా అభివృద్ధి చేశారని మాజీ మంత్రి కామినేని అన్నారు.

## హ్యాండ్లూమ్ క్లస్టర్... ధర్మవరానికి వరం..!!

-మొదటిపేజీ తరువాయి

అప్పగించాలని సంబంధిత అధికారులను హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ కమిషనర్ జీ. రేఖా రాణి ఉన్నతాధికారులకు, అధికారిక లేఖ రాసి ప్రాజెక్ట్ అమలులో ఆలస్యం జరగకుండా భూమి హ్యాండోవర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీ సత్య సాయి జిల్లా, పరిధిలోని ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సుమారు 9.84 ఎకరాల భూమిపై ఏర్పాటు చేయనుండగా, ఇప్పటికే 25 సంవత్సరాల లీజ్ పద్ధతిలో భూమి కేటాయింపుకు అనుమతి లభించినట్లు మంత్రి కార్యాలయం వారు తెలియజేశారు. జాతీయ హ్యాండ్లూమ్ అభివృద్ధి కార్యక్రమం కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మద్దతుతో అమలు అవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ద్వారా నిధులు మంజూరై, తొలి విడతగా రూ.298.03 లక్షలు విడుదలైనట్లు మంత్రి కార్యాలయం వారు వెల్లడించారు. డిజైన్ స్టూడియో ఏర్పాటు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ అభివృద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తి యూనిట్లు, ప్రాజెక్ట్ అమలు సహాయక వ్యవస్థలు, హ్యాండ్లూమ్ కార్మికులకు ఆధునిక సదుపాయాల కల్పన వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా ధర్మవరం హ్యాండ్లూమ్ రంగాన్ని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని వివరించారు. ఇప్పటికే నిధులు విడుదలైన నేపథ్యంలో ప్రాజెక్ట్ అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా భూమిని వెంటనే హ్యాండ్లూమ్స్ శాఖకు అప్పగించాలని అధికారులను కోరిన చర్యలు అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో హ్యాండ్లూమ్ కార్మికుల జీవనోపాధి బలోపేతం, స్థానిక ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి లక్ష్యాలతో ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొంటూ, ఈ ప్రాజెక్ట్ అమలులోకి రావడం ద్వారా ధర్మవరం హ్యాండ్లూమ్ రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు స్థానిక నేయుగాళ్లకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలవనుందని మంత్రి కార్యాలయం వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

### జనసేన సభ్యత్వం - కార్యకర్తకు భరోసా
### ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే

**గోనెగండ్ల :** జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జీ శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారిని సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమి లుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ మీడియా ఇంచార్జీ గానిగ బాషా, మండల నాయకులు మాలిక్, రామంజి నేయులు, భాస్కర్, ఉత్తేజ్, దూద్ పీరా, అలి బాషా, హనుమంతు, అదామ్ పాల్గొన్నారు.

### సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా,